మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

సేవ్ జర్నలిజం పేరుతో ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : దేశవ్యాప్తంగా జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ఐజేయు కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు డిమాండ్ చేశారు. ఐజేయు పిలుపుమేరకు గాంధీ జయంతి సందర్భంగా, సేవ్ జర్నలిజం పేరుతో శ్రీకాకుళం జిల్లా కేంద్ర జర్నలిస్టులు స్థానిక ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతాడ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ధర్మారావు మాట్లాడుతూ ప్రపంచంలో మీడియా విస్తృతి పెరిగిందని, సోషల్ మీడియా కూడా ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పారు. మన్ కీ బాత్ కార్యక్రమమే కాకుండా, ప్రధాని మోడీకి కూడా సొంత సోషల్ మీడియా ఉందని గుర్తు చేశారు. ప్రపంచంలో పాకిస్తాన్ కన్నా భారత దేశంలో మీడియా స్వేచ్ఛ స్థాయి దిగజారి పోయిందని తెలిపారు. జర్నలిస్టుల కోసం ఉన్న ఒకే ఒక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి, కార్మిక శాఖలో విలీనం చేసిందని తెలిపారు. కానీ, ఈనాటి వరకు మార్గదర్శక సూత్రాల తయార కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం అవసరమని అన్నారు. దీన్ని రూపొందించడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేస్తున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో, కరోనా సీజన్లో చనిపోయిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించారని, ఆంధ్రప్రదేశ్లో మాత్రం జీవో ఇచ్చి కూడా, సహాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జాతీయ, రాష్ట్రస్థాయిలో సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జిలతో మీడియా కమిషన్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ మీడియాలో కార్పోరేట్ల జోక్యం పెరిగిపోయిందని, ప్రధాన మీడియా సంస్థలు రాజకీ య సంస్థల అనుబంధాలుగా మారిపోయాయని పాఠక, ప్రేక్షక లోకం భావిస్తుందని చెప్పారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయక పోతే, ప్రజాస్వామ్యం మనుగడ ప్రమాదంలో పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంవి మల్లేశ్వరరావు, యూనియన్ సీనియర్ నాయకులు బగాది శ్రీరామ్ మూర్తి, ముళ్ళపూడి సాయికుమార్, జీవి నాగభూషణరావు, పొదుగు రాజు, స్యామ్నా జిల్లా నాయకులు చౌదరి సత్యనారాయణ, ఎస్ నవచైతన్య, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల నాయకులు కనకల రామారావు, కళ్యాణ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ నాయకులు జీవి నరసింహమూర్తి, దుర్గ మహంతి రామారావు, జాబ్ జిల్లా అధ్యక్షులు సూరి చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్ఐఏ సోదాల కలకలం

- పౌరహక్కుల, ప్రజా సంఘాల , తదితర నేతల ఇళ్ళ లో సోదాలు

- కరపత్రాలు, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్న ఎన్ ఐ ఏ అధికారులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ ఐ ఏ) అధికారులు సోమవారం ఉదయం ఏక కాలం లో ఆరు చోట్ల ఎన్ ఐ ఏ బృందాలు సోదాలు జరిపారు. దీంతో జిల్లా ఒక్క సారిగా ఉలిక్కి పడింది. దళిత, ప్రజా, పౌర హక్కుల సంఘాల నేతలు, మావోయిస్టు సానుభూతి పరులుగా భావిస్తున్న కొందరి ఇళ్ళ పై ఆకస్మికంగా సోదాలు చేసి సాహిత్యం పుస్తకాలు, కరపత్రాలు, సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని హైదరాబాద్ లో విచారణకు హాజరు కావాలని నోటీస్ లు ఇచ్చారు. శ్రీకాకుళం నగరంలో నివాసం ఉంటున్న కులనిర్మూన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మిస్కా కృష్ణయ్య, మానవ హక్కుల సంఘం నేత జగణమోహన రావు, మానవ హక్కుల నేత, న్యాయవాది కిలారి ఈశ్వర రావు, పలాస మండలము మకనాపల్లికి చెందిన మావోయిస్టు సానుభూతి పరుడు సాలిన వీరాస్వామి, వజ్రపు కొత్తూరు మండలం మావోయిస్టు సానుభూతి పరురాలు ఇటీవలి మృతి చెందిన జయమ్మ, టెక్కలి మండలం మనసబ్ పేటలో నివాసం ఉంటున్న కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకర రావు ఇళ్ళల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు నిర్వహించారు. ఇంటిలో అనువనువునా శోధించి కరపత్రాలు, వారి వారి సంఘాల లెటర్ హెడ్లు, రసీదు పుస్తకాలు, సాహిత్య పుస్తకాలు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 25 హైదరాబాద్లో ఎన్ఐఏ కార్యాలయం లో విచారణకు హాజరు కావాలని నోటీస్ లు ఇచ్చినట్లు సమాచారం. 11 మంది ఎన్ఐఏ అధికారాలు ఈ సోదాల్లో పాల్గొన్నట్లు సమాచారం. గతంలో ఎప్పుడు లేని విధంగా జిల్లాలో ఎన్ఐఏ అధికారుల సోదాలుతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

ప్రజా కళాకారుడు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కవిటి : ఉద్దానం ప్రాంతంలో ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తికి సుపరిచితమైన కళాకారుడుగా తన కళా రూపాల ద్వారా ప్రజా సమస్యలపై గళమెత్తిన గేదెల వెంకటేశ్వరరావు ప్రజా కళాకారుడు అని సాటి కళాకారులు పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని సోమవారం అనేక ప్రాంతాల నుంచి కళాకారులు కుటుంబీకులను పరామర్శించి వెంకటేశ్వరరావు సేవలను కొనియాడారు. జానపద కళలైన కోయద్యాన్సు, రాజమ్మ వేషం, పులినాట్యం వంటి ఎన్నో కళా రూపాల ద్వారా ఉద్దానం ప్రాంతంలో ప్రజా కళాకారునిగా వెలుగొంది ఎంతో మందికి గురువుగా కళామతల్లి సేవలందించి అనేక కళా రూపాల్లో శిక్షణ ఇచ్చి ఎంతగానో తీర్చిదిద్దారని అన్నారు. ఉద్దానంతో పాటు పక్కనున్న ఒడిశా గ్రామాల్లోనూ వందలాది మంది కళాకారులను రూపొందించిన ఘనత వెంకటేశ్వరరావుకే దక్కుతుందని పేర్కొన్నారు. అటువంటి కళాకారుడు భౌతికంగా దూరమైనా అందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పేర్కొంటూ వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద కపాసుకుద్ది గ్రామంలో నివాళులు అర్పించారు. వెంకటేశ్వర రావు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

మృతుడు కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - పలాస : మండలంలోని పెద ంచల గ్రామంలో నంది గాం వెంకట్రావు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న పలాస సామాజిక కార్యకర్త మన్మాల శ్రీనివాస్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమయంలోనైనా ఎటువంటి అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

సమర్థ రీతిలో పనిచేయండి : రెవెన్యూ మంత్రి ధర్మాన

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : నగర వైఎస్సార్సీపీకి నూతన క్లస్టర్ అధ్యక్షులుగా చౌదరి సతీష్, పాలకొండ అప్పారావు నియమితులయ్యారు. అలాగే శ్రీకాకుళం రూరల్, గార మండలాలకు సంబంధించి ఆయా శాఖలకు కొత్త అధ్యక్షు లను పార్టీ నియమించింది. ఈ క్రమంలో చిట్టి జనార్ధన రావు, పీస గోపిలకు కీలక బాధ్యతలు అప్పగించింది. వీరి నియామాకాలకు సంబంధించి నిన్నటి వేళ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం మంత్రి ధర్మానను క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు బాగా పనిచేయాలని, పార్టీ గెలుపునకు అలుపెరుగక శ్రమించాలని మంత్రి ధర్మాన వీరికి సూచించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో సర్కారు చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలని, ఇంటింటికీ చేరుకుని జగన్ నాయకత్వాన్ని సమర్థించే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. ప్రస్తుతం అమలు అవుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ధర్మాన పిలుపునిచ్చారు. నగరంతో పాటే శ్రీకాకుళం రూరల్, గార మండలాలకు అభివృద్ధి విషయమై ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. విద్య, వైద్య రంగాలకు నిధులు అధికంగా వెచ్చించామని అన్నారు. పాలనలో వచ్చిన మార్పులను సంబంధిత సానుకూల ఫలితాలను ప్రజలకు వివరించేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

విశాలాంధ్ర - రణస్థలం : జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, ఎచ్చెర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొత్త కోట్ల సింహాద్రి నాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా పాటిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ కె. లక్ష్మీ, కె. జోగినాయుడు, మీసాల గణేష్, సూరప్పుడు, తదితరులు పాల్గొన్నారు.

రైతులతో పొలం వద్ద కశాయాలు తయారీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ఇబ్రహీంబాద్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు పొలం వద్ద కషాయం తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జ్ రజిని మాట్లాడుతూ గ్రామంలో కూరగాయలు సాగు ఎక్కువగా చేస్తుంటారని అందువలన కూరగాయలలో వచ్చే పురుగుల నియంత్రణకు బ్రహ్మాస్త్రం మరియు అగ్ని స్త్రం కషాయాలను తయారు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి మరియు రైతు నీలారావు పాల్గొన్నారు. అదేవిధంగా గొలివివానిపేట గ్రామంలో వరి పంటకు రైతులు చేత జిల్లేడు కషాయాన్ని తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ధనంజయరావ్, హరేరామ్, పూర్ణ పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న సినీ గాయని

విశాలాంధ్ర - అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని సోమవారం సిని సంగీత గాయని కుమారి బమిడి పాటి శ్రీ లలిత దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘన స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వ దించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు పాల్గొన్నారు.

సేవ్ జర్నలిజం

విశాలాంధ్ర - టెక్కలి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులపై ప్రదర్శిస్తున్న వివక్షత దాడులు దృష్ట్యా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మరియు ఏపీయూడబ్ల్యూజే ఇచ్చిన పిలుపు మేరకు టెక్కలి ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమ వారం గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సేవ్ జర్నలిజం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బి నర్సింగరావు, సభ్యులు నర్సిపురం శేఖర్, కిరణ్ స్వామి, రాంజీ, కృష్ణారావు, గనియా శివకుమార్, గోపీనాథ్, వినాయక రావు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

వంశధార తీరాన టీడీపీ జలదీక్ష

విశాలాంధ్ర - కొత్తూరు : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ తమ నిరసనలో భాగంగా సోమవారం మండలం మదనాపురం గ్రామం వంశధార నది తీరాన స్థానిక తెలుగు దేశం శ్రేణులు ఆ పార్టీ పాతపట్నం ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అద్వార్యంలో జలదీక్ష నిర్వహించారు మహిళలు పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నినాదాలు చేశారు.

జాతిపిత మహాత్మా గాంధీకి ఎస్పీ జి.ఆర్. రాధిక నివాళి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగరంలో స్థానిక బాపూజీ కళా మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా ఎస్పీ జి. ఆర్. రాధిక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో టౌన్ డిఎస్పీ వై.శృతి, ట్రాఫిక్ డిఎస్పీ సిహెచ్. జీవి ప్రసాద్‌రావు, సీఐ పి.శ్రీనివాసరావు, ఎస్ఐ లక్షణ రావు, సిబ్బంది ఉన్నారు.

టీడీపీ నాయకులు నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - జలుమూరు : మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా చంద్రబాబుపై జగన్ సర్కార్ తప్పుడు కేసులు, అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా సత్యమేవ జయతే దీక్షలో భాగంగ నరసన్నపేట పట్టణంలో గల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రాంగణంలో వద్ద ఉన్న జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలు వేశి నివాళులు అర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకాలు చేత పట్టుకొని పాదయాత్ర చేస్తూ, గాంధీ ఆశయాలు కొనసాగించాలి అనే నినాదంతో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం వద్దకు చేరుకొన్నారు. ఈ సత్యమేవ జయతే దీక్షలో మాజీ శాసన సభ్యులు - ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి మరియు మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బగ్గు సుగుణమ్మ, ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితునికి 'మాతృమూర్తి' సహాయం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేటకు చెందిన ఆర్ది బాలయ్య నిరు పేద కుటుంబానికి చెందిన వ్యక్తి. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో విధి వెంటాడి తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. కొన్నాళ్లుగా కదల్లేక సరైన వైద్యం చేయించుకోలేక ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ పరిస్థితిని తెలుసుకుని కవిటి మండలం కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సంఘం సోమవారం సోంపేటలో గల బాలయ్య ఇంటికి వెళ్లి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘ ప్రతినిధులకు, సభ్యులకు బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

గొల్లవూరులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం గొల్లవూరు పంచాయతీ జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం వైకాపా ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగులు, స్థానికసర్పంచ్, ఎంపీటీసీలతో కలిసి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు అందరూ ఆదరించాలని కోరారు.

పలాస నియోజకవర్గంలో ఎన్ఐఎ సోదాలు

ఫోన్లు, సాహిత్యం స్వాధీనం

25న హైదరాబాద్‌కు రావాలని నోటీసులు

విశాలాంధ్ర - పలాస/ వజ్రపుకొత్తూరు : పలాస నియోజక వర్గంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోదాలు కలకలం రేపాయి. పలువురు ప్రజాపౌర సంఘాల నేతలు, మావోయిస్టు సానుభూతి పరులుగా భావిస్తున్న వారి ఇళ్లల్లో సోమవారం వేకువజాము నుంచి ఎన్ఐఎ బృందాలు సోదాలు జరిపి కొన్ని పుస్తకాలు, సాహిత్యం, కరపత్రాలు స్వాధీనం చేసుకొని సంబంధికులకు నోటీసులు జారీ చేశారు. పలాస మండలం మాకన్నపల్లి గ్రామానికి చెందిన పౌరహక్కుల నేత సాలిన వీరాస్వామి ఇంట్లో ఎన్ఐఎ అధికారుల బృందం సోదాలు నిర్వహించారు. వీరి సోదాల్లో ఉపా కరపత్రాలు మాత్రమే లభ్యం కావడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి గ్రామానికి చెందిన అమరుల బంధుమిత్రుల సంఘం నాయకురాలు ధనలక్ష్మీ, అదే మండలం గడూరుకు చెందిన అమరుల బంధుమిత్రుల సంఘం నాయకుడు జోగి కోదండ ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ధనలక్ష్మీ ఇంట్లో విప్లవ సాహిత్యం, కోదండ ఇంట్లో కొన్ని కరపత్రాలు స్వాధీనం చేసుకున్నారు. వీరిని విచారణ కోసం ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లో గల ఎన్ఐఎ కార్యాలయానికి హాజరుకావాలని నోటీసులు జారీ చేసి అధికారులు వెళ్లిపోయారని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా పౌరహక్కుల నేత సాలిన వీరాస్వామి మాట్లాడుతూ తాను సాధారణ రైతు కూలీనని, తన ఇంట్లో ఎన్ఐఎ అధికారులు సోదాలు చేయడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు.

ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయి

ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.మహారణ

విశాలాంధ్ర - కాశీబుగ్గ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.మహారణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఐజెయు పిలుపు మేరకు కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద సెవ్ జర్నలిజం నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడానికి అనేక నిబంధనలు పెట్టిందని, రాష్ట్రంలో గల అనేక మంది జర్నలిస్టులకు ఈ నాటికి అక్రిడేషన్లు మంజూరు చేయడం లేదని అన్నారు. కరోనా కాలంలో విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టులకు 5 లక్షల రూపాయలు అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో విడుదల చేసినా ఇంత వరకు సహాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపైన జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జగదీష్, సభ్యులు అంది రాము, నాని, నారాయణ, గంగు శ్రీను, రూప్‌సుందర్, అంజి, బోస్, భాస్కరరావు, మేఘన, రాజగోపాల్, కింజరాపు క్రిష్ణ, త్యాడి, మమ్ము, వాసులు పాల్గొన్నారు.

వైసీపీకి 'కోత' దూరం..?

విశాలాంధ్ర - పలాస : వైసీపీ నేత, పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు వైసీపీకి దూరంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన కోత మూడేళ్ల క్రితం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైసీపీ కండువాను వేసుకొని ఆ పార్టీలో చేరారు. అప్పటి నుంచి మున్సిపాలిటీలో ఆ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా అధినాయకుడు పట్టించుకోకపోవడంతో మనస్థాపం చెంది ఆ పార్టీకి దూరంగా ఉండి తనదైన శైలిలో ప్రజాసేవ చేసేందుకు సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. చైర్మన్ హయాంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన కోత గత మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కొంత కారణమయ్యారని అయినా ఆయన సేవలను గుర్తించకపోవడంతో ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్న కోత వైసీపీలోనే కొనసాగుతారని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన అభిమానులు తెలుపుతున్నారు. గత మూడున్నరేళ్లుగా ఎటువంటి పార్టీ పదవులు ఆశించకుండా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అజ్ఞలను పాటిస్తూ వచ్చిన కోతకు మనస్థాపం ఎందుకు కలిగిందో తెలియాల్సి ఉంది.

ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదుర్ శాస్త్రిల జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భారత దేశ ముద్దు బిడ్డలు కీ.శే. మహాత్మా గాంధీ, లాల్ బహుదుర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సవలాపురపు వెంకటరమణ మాదిగ నివాళులు అర్పించారు. నగరం గోంటివీధి లో తన స్వగృహం లో రమణ మాదిగ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ, శాస్త్రి జీవిత విశేషాలను విద్యార్థి లు, ప్రజలు చదువు కొని వారు దేశం కోసం చేసిన సేవలను తెలుసుకొని భవిభరతము లో ఈ ప్రజలందరూ వారి ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని ప్రజలకు కోరరారు. ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ టిడిపి 16 డివిజన్ అధ్యక్షులు సవలాపురపు లక్ష్మి, భార్గవి, బాలాజీ చైతన్య, పరిణిక, వినయ్ వరుణ్, గోపి, చిన్న పిల్లలు పాల్గొన్నారు. అలాగే పుట్టినరోజు సందర్భంగా మిఠాయిలు పంపిణి కార్యక్రమం చేపట్టారు.

ఉచిత వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక పాతబస్ స్టాండ్ ధరి వద్దగల నేత్రసేకరణ కేంద్రంలో ప్రజలంతా ఉచిత వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్ చల్లా ఓబులేష్ తెలిపారు. గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలో ప్రముఖ వైద్యుల సహకారంతో సోమవారం నుండి శనివారం వరకు నిర్వహిస్తున్న ఉచిత సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకొని ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం నేత్ర వైద్య నిపుణులు డా. పి.ఎల్.ఎన్ రాజు, డా. దినేష్కాంత్ ఉదయాన, దంతవైద్య నిపుణులు డా. ప్రేమ్ సక్కారి, కుటుంబా వైద్య నిపుణులు డా. కెల్లి.చినబాబు, జనరల్ ఫిజీషియన్ లైఫ్ హాస్పిటల్ డా. ఎస్. చంద్రశేఖర్, డా. పి.రామకృష్ణ, ఎముకల వైద్యనిపుణులు డా.ఎస్.వెంకట రాజేష్, ఫిజియోథెరఫిస్ట్ డా. కె.లక్ష్మణ మూర్తి, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావులను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డా.కె.సుదీర్, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ సభ్యులు, యువజన అవార్డు గ్రహీత పెంకి. చైతన్య, బి.సతీష్ కుమార్ సభ్యులు పాల్గొన్నారు.

అహింసా మార్గమే గొప్పదన్న గాంధీ

డీసీసీ అధ్యక్షురాల బొడ్డేపల్లి సత్యవతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : సర్వకాల సర్వావస్థల యందు అహింసా మార్గము ఆయుధాన్ని ఎంచుకొని గాంధీజీ మహాత్ముడ య్యాడని డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని వన్ వే కూడలి వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింస మార్గమని ఆయుధాన్ని ఎంచుకొని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టారని గుర్తు చేశారు. ఆయన అనుసరించిన మార్గం సత్యమేవ జయతే అన్న నినాదంతో పోరాట పటిమ సాగించారని తెలిపారు.అలాగే లాల్ బహుదూర్‌శాస్త్రికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ లాంటి గొప్ప వాళ్ల వల్ల మన దేశానికి స్వాతంత్రం వచ్చి మనం ఈనాడు అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం ఆనాడు వాళ్లు పెట్టిన బిక్ష అని గుర్తు చేశారు. గాంధీ మహాత్ముని ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని శాంతి అహింస సత్యం అనే వాటిని ఆయుధాలుగా చేసుకొని నేటి సమాజంలో జరుగుతున్న దారుణాలను ఖండించాలని అన్నారు. ఆ రోజుల్లో లాల్ బహుదూర్ శాస్త్రి గారు జై జవాన్ జై కిసాన్‌లి అనే నినాదంతో విప్లవాత్మక మార్పులకు పునాది వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సనపల అన్నాజీ రావు,లఖినేని నారాయణరావు, బసవ షణ్ముఖ రావు, పప్పల రవణ, లఖినేని సాయిరాం, కూన సుందర్రావు, బొత్స రవణ, గురువుబెల్లి కృష్ణమూర్తి, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, దాలయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్వాసితుల మహాధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మూలపేట పోర్టు నిర్వాసితుల సమస్యలపై ఈనెల 6 న అఖిలపక్ష సమావేశం నిర్ణయం మేరకు మూలపేట గ్రామంలో మూలపేట, విష్ణు చక్రం నిర్వాసితుల సమస్యలపై అఖిలపక్ష పార్టీల ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ కోరారు. ఆదివారం ఆయన మూలపేట గ్రామంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోర్టు నిర్వాసితుల బలవంతపు భూసేకరణ ఆపాలని, నివాస యోగ్యమైన స్థలములో ఇల్లు నిర్మించే అవకాశం ఇవ్వాలని, వంటలను ధ్వంసం చేసిన దానికి న్యాయమైన నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పేడాడ పరమేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి, డి. గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాంద్ర ప్రకాష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావులు పాల్గొంటారని ఆయన తెలిపారు. గత నెల 11వ తేదీన జరగవలసిన మహాధర్నా వాయిదా పడిన సందర్భంగా, ఈ నెల 6వ తేదీన ఈ ధర్నా నిర్వహించి అనంతరం విశ్వ సముద్ర కంపెనీ జనరల్ మేనేజర్ కి, కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందిస్తామని వారు తెలిపారు. ఈరోజు జరిగిన అఖిలపక్ష సమావేశంలో, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. యుగంధర్, జీరు సుందర రావు ,నారం నాయుడు, గిన్ని. మల్లేష్ పాల్గొననున్నారు.

జర్నలిస్టులకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పాతపట్నం : దేశంలో జరుగుతున్నటు వంటి జర్నలిస్టులపై దాడులను ఖండిస్తూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మరియు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ యూనియన్ జర్నలిస్ట్ మరియు సామ్నా జిల్లా శాఖ వారి పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, మరియు మెలియాపుట్టి ఏపీడబ్ల్యూజే కి సంబంధించినటువంటి జర్నలిస్టులు సంయుక్తంగా పాతపట్నంలో మహాత్మగాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శాంతి యుతంగా "సేవ్ జర్నలిజం" అంటు ధర్నా నిర్వహించారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశం లో ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు జీతాలు లేని బ్రతుకులు బతుకుతున్నది జర్నలిస్టులేనని ప్రభుత్వ ఉద్యోగులకు 8గంటలు డ్యూటీ టైం ఉంటుంది కానీ జర్నలిస్టులకు 24 ఐ7 పనిచేస్తున్నా వారి ప్రాణాలకు భద్రత లేదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ విషయంలో కూడా ఆంక్షలు విధించడం దారుణమని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న మాట కలగానే మిగిలిపోతోందని, సంస్థ ఇచ్చే ఐడి కార్డు ద్వారా జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని జర్నలిస్టుల భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తేవాలని పలువురు జర్నలిస్టులు వారి ఆవేదనను వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పాతపట్నం, మెలియాపుట్టి, మండల శాఖ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ యూనియన్ జర్నలిస్ట్ సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పలాస నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పోటీ..?

విశాలాంధ్ర - పలాస : 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పలాస అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా కాళింగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి పోటీ చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన నుంచి కాళింగులను ఆధరించిన కాంగ్రెస్ పార్టీని తిరిగి పునఃవైభవం తీసుకురావడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పలాస నియోజకవర్గంలో 54వేల పైచిలుకు ఓట్లు గల ఈ కులంనకు చెందిన కొంతమంది నాయకులు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో జిల్లాలో అమదావలస, టెక్కలి, పలాస నియోజకవర్గాలు కళింగ సామాజిక వర్గ స్థావరాలుగా భాసిల్లాయి. అయితే గతంలో ఈ సామాజిక వర్గానికి చెందిన సుమారు పది మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంతం నుంచి ఎన్నుకోబడ్డారు. వారు ప్రజల ఆమోదం పొంది మంచి పరిపాలన అందించారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో దివంగత నేత రాజశేఖరరెడ్డి శకం ఆరంభం కావడంతో జిల్లాలో కళింగుల పతనం ప్రారంభమైందని, ఇదే వరవడిని ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి కొనసాగిస్తున్నట్లు వారు భావిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో రాజశేఖరరెడ్డి పాలనలో రెండు క్యాబినెట్లలో అర్హులైన నాయకులు దివంగత నేత అప్పయ్యదొర, మహిళా నాయకురాలు బొడ్డేపల్లి సత్యవతిలు ఉన్నప్పటికీ వారికి మంత్రి వర్గంలో ప్రాముఖ్యత ఇవ్వకుండా వెలమల కులానికి చెందిన ప్రస్తుత రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ప్రాముఖ్యత ఇచ్చి సముచిత స్థానం కల్పించి రాజశేఖరరెడ్డి మంత్రి వర్గం రోడ్లు భవనాల శాఖా కీలకమైన రెవిన్యూ శాఖలను అప్పగించారని కళింగులు ఇప్పటికీ నెమరవేసుకుంటున్నారు. నీతి నిజాయితీకి నిలవెత్తు నిదర్శనంగా ఉండే దివంగత మాజీ ఎం.పి కణితి విశ్వనాథంను వై.ఎస్.రాజశేఖరరెడ్డి తన వెనుక తిప్పుకొని తీర అధికార పగ్గాలు చేతికి వచ్చేకా డాక్టర్ కణితిని వెనక్కి నెట్టి ఆయన వైరి వర్గాలకు వైఎస్ ప్రోత్సహించారనే అపవాదం ఉంది. మరొక్క సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత నేత హనుమంతు అప్పయ్యదొర 23 జనవరి 1999 కాశీబుగ్గ హైస్కూల్ క్రీడామైదానంలో వై.ఎస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా బహిరంగంగా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, తన క్యాబినెట్‌లో అప్పయ్యదొరను తీసుకుంటానని బహిరంగంగా మాట ఇచ్చిన వై.ఎస్. అ మాటను నిలబెట్టుకోలేదని ఆయన అభిమానులు ఇప్పటికీ వాపోతున్నట్లు సమాచారం. మంత్రి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో జిల్లాకు చెందిన కళింగ నేత సీనియర్ నాయకులు తమ్మినేని సీతారామ్ ఉండగా వారిని మంత్రి వర్గంలో తీసుకోకపోవడానికి కారణం ఇప్పటికీ అంతు చిక్కడం లేదని వారు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా, పదిసార్లు మంత్రిగా (1994-2004) కొనసాగిన ప్రస్తుత రాష్ట్ర స్పీకరు కళింగ కులానికి చెందిన తమ్మినేని సీతారాంకు వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వరని, ఏడాది కాలంగా ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం వైసీపీ జిల్లా ఎమ్మెల్యే సీతారాం ఒక్కరే ఈ కులానికి చెందిన వారు కావడం గమనార్హం. కళింగులకు పూర్వ వైభవం, గుర్తింపు, గౌరవాన్ని ఏ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందో కష్టకాలంలో ఉన్న అదే పార్టీని వెనుదన్నుగా నిలిచి కాంగ్రెస్ పునఃవైభవానికి నియోజకవర్గ కళింగ నేతలు కృషి చేస్తున్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే వీరి ఆలోచన తుది వరకు కొనసాగుతుందో లేదో వేచి చూద్దాం..!

రామరాజ్యాన్ని రావణకాష్టం చేసిన జగన్

టెక్కలి నియోజకవర్గ టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రామరాజ్యం లాంటి ఆంధ్ర ప్రదేశ్‌ను జగన్‌మోహన్‌రెడ్డి రావణ కాష్టంగా చేశాడని టెక్కలి నియోజకవర్గ టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం టీడీపీ సీనియర్ నాయకుడు నారాచంద్రబాబు జైల్లో, నారా లోకేష్ ఢిల్లీలో, నారా భువనేశ్వరి, నారా బ్రహ్మణిలు జైలు బయట చేస్తున్న సత్యమేవ జయతే నిరసన దీక్షకు మద్దలుగా కోటబొమ్మాళి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. ముందుగా టీడీపీ కార్యాలయం వద్దనుంచి టీడీపీ శ్రేణులు అంతా పాతబస్టాండ్ గాంధీ విగ్రహం వరకు బైక్‌పై వచ్చి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ నాయకులంతా తలకు నల్లబార్జీలు ధరించి, గాంధీజీ చిత్రపటాలు పట్టుకొని నిరసన తెలిపారు. మహాత్మ న్యాయం ఎక్కడా అంటూ నినదాలు చేసి గాంధీజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుకు వస్తొన్న ప్రజాభిమానం, ఆదరణ తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం ఆకారణంగా అయన్ను నైపుణ్యాభివృద్ధి సంస్థలో తప్పుడు కేసు నమోదు చేసి జైలు పాలు చేసిందన్నారు. రాజకీయ దురుద్దేశంతో జగన్ మరలా ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్‌లో అవినీతి జరిగిందని కుట్రలకు తెరలేపుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, వెలమల విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్, జీరు భీమారావు, హనుమంతు రామక్రిష్ణ, టీడీపీ నాయకులు గొండు లక్ష్మణరావు, మెండ అప్పారావు, కూన జనార్ధన్, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల మహిళ అధ్యక్షురాలు మెండ ధమయంతి, దేవాది సింహాద్రి, బాడాన రమణమ్మ, కర్రి అప్పారావు, హనుమంతు అప్పలరాజు, బెండి అన్నపూర్ణ, మోడి రామచంద్రరావు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బాబు కోసం సత్యమేవ జయతే దీక్ష

భువనేశ్వరికి మద్దతుగా గొండు స్వాతి శంకర్ నిరాహార దీక్ష

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని శ్రీకాకుళం తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని వాకలవలస ప్రధాన రహదారి వద్ద శ్రీకాకుళం తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపడుతున్న నిరాహార దీక్షకు సంఘీభావంగా సోమవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ లాంటి నియంతకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ కేసు ఎత్తివేసే వరకు ప్రజా ఆందోళన కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం విలువలు పతనమవుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు బలమైన ప్రజా ఉద్యమం రావలసిన అవసరం ఉందని అందుకు ప్రతి ఒక్కరు ముందుకొచ్చి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. పరిపాలన దక్షకుడు చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని యావత్ రాష్ట్ర ప్రజలు తప్పుపడుతుందని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమాలపై అణిచివేత ధోరణి అవలంబించారన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసే విధానం రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. దేశంలోనే ప్రజాస్వామ్యం మంటకలిసి పోతుందని జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నంతవరకు ఈ రాష్ట్రంలో మానవ హక్కులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మందికి పైగా మహిళలు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, సింగుపురం మాజీ ఎంపిటిసి వంగ మహాలక్ష్మి, సానివాడ సర్పంచ్ రుప్ప లక్ష్మీ, కల్లేపల్లి మాజీ సర్పంచ్ మూకళ్ళ శ్రీదేవి, మాజీ జడ్పిటిసి గొండు ధాత్రిజ, మాజీ సర్పంచ్ వాకలవలస పేడాడ శ్రీదేవి, కిష్టప్పపేట వైస్ ప్రెసిడెంట్ అరసవిల్లి సత్యవతి, శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగు మహిళా జనరల్ సెక్రెటరీ రెడ్డి యామిని శంకర్, శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపి యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గొండు శంకర్, మాజీ ఎంపీపీ గొండు జగపతి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - పాతపట్నం : ప్రపంచం గర్వించదగ్గ మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ. ఒక్క భారతజాతే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గర్వించదగ్గ మహా వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని పాతపట్నం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పాతపట్నం కోర్టు కూడలి వద్ద గల మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహా లకు పూలమాలవేసి మాట్లాడుతూ మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో సాధ్యపడిందని, అందుకు సచివాలయ వ్యవస్థే నిదర్శనమని అన్నారు. అదేవిధంగా మచ్చలేని మహా నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎ ఎం సి చైర్మన్ కొండాల అర్జునారావు, సచివాలయ మండల కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైసీపీ విభాగ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, కోదూరు సర్పంచ్ ప్రతినిధి పనుకు మోహనరావు, నీలమణి దుర్గా ఆలయకమిటీ చైర్మన్ మరియు సభ్యులు నూలు ఈశ్వరరావు, పద్ద నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, వైసీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సిహెచ్‌సి డైరెక్టర్ మజ్జి వరదరాజు, తూర్పు కాపు జిల్లా నాయకులు టంకాల సుధాకర్, పెద్దింటి తిరుపతిరావు, అందవరపు రాజు, కానుకల బైరాగి, పోలుబోతు బుద్దు, పిన్నింటి పాల్గునరావు, ఎన్ని శిరీష్, దాసరి సోమేశ్వరరావు తో పాటు ప్రదీప్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జయంతి వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : భారత జాతిపిత మహాత్మా గాంధీజీ మరియు స్వాతంత్ర సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా టెక్కలి నియోజక వర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ మరియు పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

ప్రతి ఒక్కరి గుండెల్లో కొలువుండే మహానేత గాంధీ మహాత్ముడు

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రతీ ఒక్కరి గుండెల్లో కొలువుండే మహానేత మహాత్మా గాంధీ, మహాత్ముని సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీజీ 154వ జయంతోత్సవం, గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్. అవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్ర పఠానికి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ రాఘ వేంద్ర మీనా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన పర్యవేక్షణలో సుపరిపాలన ఉండాలనే దిశగా మనమంతా నడవాలని ఆకాక్షించారు. మహాత్మా గాంధీ హృదయ నేత అని ప్రతి ఒక్కరి హృదయం లో కొలువున్న రన్నారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి రైతుల కోసం చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన ప్రాణాలను పణంగా పెట్టి భారతీయులకు స్వేచ్ఛనిచ్చిన మహావ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జీవిత విశేషాలు, వారు దేశానికి అందించిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్, కలెక్టరెట్ ఎఓ రాజేశ్వరరావు, హెచ్.సెక్షన్ శ్రీకాంత్, బి. సెక్షన్ సురేష్, రామ్మూర్తి వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్ అధికారులు సిబ్బంది మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

వరి పంటకు జిల్లేడు ద్రావణం తయారీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సిబ్బంది చేపేనపేట యూనిట్ పరిధిలో జి.కె వలస, కొరపాం, నిమ్మతొర్లు వాడ, కొత్తవలస గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత జిల్లేడు ద్రావణాన్ని తయారు చేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జ్ చిరంజీవి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు వాతావరణ పరిస్థితులు వలన తెగుళ్ల పురుగులు రావడానికి అవకాశం ఉన్నందున రైతులు చేత ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పలు రకాల కషాయాలను తయారు చేయించి పంటలకు వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లేడు ద్రావణం పంటకు పిచికారి చేయడం వలన ప్రధానంగా పోషక లోపాలను అధిగమించ వచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతిరావు, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ పాల్గొన్నారు.

మహాత్ముడి మార్గాలే...జీవిత గమ్యాలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మహాత్ముడి మార్గాలే నా జీవత గమ్యాలని, నా చిన్నతనంలో మా తండ్రి రఘుపాత్రుని రంగనాథం 1940లో గాంధీ పిలుపు మేరకు ఉప్పు సత్యగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్ళారని గాంధీవాధి రఘుప్రాతుని వసంతకుమార్ అన్నారు. సోమవారం 155వ గాంధీ జయంతి సందర్భంగా ఆయన స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి గాంధీ అభిమాని కావటంలో గాంధీ పిలునిచ్చిన ఉప్పుసత్యాగహంలో పాల్గొని జైలుకు వెళ్ళారని, తరువాత ప్రభుత్వం గుర్తించి ఐదు ఎకరాల భూమిని కూడా మాకు ఇచ్చిందని వసంత్ తెలిపారు. గాంధీ ఆశయాలను నచ్చి ఆయన మార్గంలో పయనించాలని చిన్ననాడే అనుకున్నానని అప్పటి నుంచి తనకు తోసిన సహాయం ప్రజలకు చేస్తున్నానని అయన తెలిపారు. ప్రతీ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్‌డే, గాంధీజయంతి రోజులలో విద్యార్థులకు గాంధీ గురించి వివరించి ఆయన మార్గంలో పయనించాలని చెబుతుంటానని ఆయన తెలిపారు. కోటబొమ్మాళి పంచాయతీ కార్యాలయంలో సుమారు 30 సంవత్సరాలు ప్రైవేటు ఉద్యోగిగా పని చేసి ప్రజలకు తనకు తోచిన సహాయం చేశానని, కోటబొమ్మాళి పంచాయతీలో వసంతకుమార్ అంటే తెలియనివారు లేరని అన్నారు. ప్రతి ఒక్కరు గాంధీ మార్గంలో పయనించి గాంధీఅశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలని ఆయన కోరారు.

పలాస : జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుద్దామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. గాంధీ జయంతి సంద ర్భంగా సోమవారం కాశీబుగ్గ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి పరిపాలన సాగిస్తున్నారన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, హనుమంతు వెంకటరావు మాష్టారు, వైస్ చైర్మన్లు మీసాల సురేష్ పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ భవాని శంకర్, విప్ దుర్గా శంకర్ పాండా, వాణిజ్య విభాగం అధ్యక్షులు బెల్లాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్,స్పోక్స్ పర్సన్ శిష్టు గోపి, గుజ్జు జోగారావు,యువజన నాయకులు హరిప్రసాద్,కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్స్,వార్డు ఇంచార్జు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో

కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద టిడిపి నాయకులు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బి నాగరాజు, వడ్డీ యాదగిరి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, నవీన్, నర్సింహులు టిడిపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు. పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైద్యులు చిన్నం నాయుడు, డాక్టర్ కూర్మారావు ,డాక్టర్ అశ్విని ,డాక్టర్ గీతారాణి ,డాక్టర్ కిరణ్ ,నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామంలో పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి పుష్ప ఎంపీటీసీ తుంగాన రవాణమ్మ మాజీ ఎంపీటీసీ దంతం వైకుంఠ రావు, పంచాయితీ కార్యదర్శి రేఖా తదితరులు పాల్గొన్నారు. పలాస కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ స్మార్ట్ పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎ వి కె శాస్త్రి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కవిటి : మండలంలోని కవిటి,పి వై జి పుట్టుగ, జగతి, బెజ్జిపుట్టుగ, బొరివంక తదితర గ్రామాల్లో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిటి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ నర్తు రామారావు,ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ చేతుల మీదుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అర్పించారు.బొరి వంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సర్పంచ్ శ్రీరాం ప్రసాద్ చేతుల మీదుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సతీష్, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ , గ్రామస్తులు పాల్గొన్నారు. కవిటి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగతి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు ఎంవి రమణమూర్తి, గ్రామస్తులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు. బెజ్జిపుట్టుగ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి సర్పంచ్ నారాయణస్వామి, గ్రామస్తులు చేతుల మీదుగా పూలమాల వేసి నివాళులర్పించారు. పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ చేతుల మీదుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలు అర్పించారు. ఈ కార్యక్రమం లలో ఉపాధ్యాయ సిబ్బంది, ఆయా గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బొరివంకలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి పాఠశాల ఆవరణలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : చిరస్మరణీయుడు మహాత్మా గాంధీ అని సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, జగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ జోగి రాములమ్మ దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య, సీతానగరం ఎంపియూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి పాపారావు లు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయా ప్రాంతాల్లో గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గాంధీజీ ప్రపంచ నాయకుడని, సత్యాగ్రహం అనే ఆయుధమును ప్రపంచానికి పరిచయము చేసిన వ్యక్తి అని అన్నారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి, కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు గాంధీజీ అని కొనియాడారు. తరతరాలకు తరగని స్ఫూర్తిని పంచిన మన జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆమహనీయుని దివ్యస్మృతికి ఘన నివాళు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పుక్కళ్ళ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వర రావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, క్రిష్ణవేణి, సీఆర్పీ, గిరి, రోజా, దయాసాగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని మారుతీ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన మురళీధరరావు అన్నారు. మారుతీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ, మాజీ ప్రధాని, భారత రత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నగరంలోని విశాఖ ఏ కాలనీలో గౌరవాధ్యక్షులు వి.వివేకానంద ఇంటి వద్ద యోగా హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొంక్యాన మురళీధరరావు గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి భారతీయులకు స్వేచ్ఛనిచ్చిన మహావ్యక్తి గాంధీజీ అని అన్నారు. అహింసా మార్గంలో గాంధీ చేపట్టిన స్వాతంత్ర్య సంగ్రామం యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వి.వివేకానంద, ప్రొఫెసర్ టి. కామరాజు, యోగా గురువు ఓంకారస్వామి, శ్రీనివాసరావు, ఎస్. గోవిందరావు, వాకర్ మన్మథరావు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : క్రిష్టియన్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం ఆద్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఆమదాలవలస పట్టణంలో గాంధీ వన్ వే జంక్షన్ లో క్రిష్టియన్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం అద్యక్షులు శామ్యూల్ అరుణ్ కుమార్, సహాధ్యక్షులు ఒంపూరు రమేష్ , ప్రధాన కార్యదర్శి పైడి మోజేష్ రాజు, గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహాయకార్యదర్శి సాల్మన్ రాజ , సభ్యులు బొర్ని, అహరోన్ , సంసోను, కృష్టారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఆర్ పిఎఫ్ సువార్త విభాగం నిర్వహణలో ఆమదాలవలస పట్టణంలో శాంతియుత సువార్త కార్యక్రమం నిర్వహించారు.

టెక్కలి : టెక్కలి మండలం చాకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి దీపారాధన మరియు తిలకదారణ మరియు పూలదండతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. అనురాధ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది మరియు జగదీశ్వరరావు, దాలయ్య, చిన్నారావు మరియు తెలుగు ఉపాధ్యాయురాలు సిహెచ్. భారతి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు శ్రీకాకుళంలో మహాత్ముని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.పోలినాయుడు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో ఉండే మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలను అలంకరించి తదుపరి జాతిపిత చేసిన విశేష సేవలను, ప్రపంచ దేశాలకు ఆయన పంచిన అహింసా ధర్మాన్ని గూర్చి ఆయన తెలిపారు. తదుపరి భారత దేశ స్వాతంత్ర సాధనలో మహాత్ముని పాత్ర పై పలుధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో సత్యము, అహింస, పరిశుభ్రత, హాస్యము, స్వేచ్ఛ మొదలగును అంశాలు ఎంత ప్రాముఖ్యత కలవో మహాత్ముని జీవిత చరిత్ర ద్వారా తెలుసుకోవచ్చని అధ్యాపకులంతా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డాక్టర్ శ్రీనివాస పాత్రో, శ్రీ చలమయ్య తో పాటు కళాశాల అధ్యాపకులు ప్రదీప్, రమణ రవిబాబు, లక్ష్మీపతి, ఢిల్లీ శ్వరరావు, ఆదినారాయణ, హారతి, శ్రీదేవి మరియు ఎన్సీసీ విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు అని తెలిపారు. అనంతరం ఎన్సిసి విద్యార్థులు గాంధీ స్మృతి వనం సందర్శించి స్వచ్ఛభారత్ నిర్వహించినట్లుగా తెలిపారు. స్వచ్ఛ హే సేవ కార్యక్రమంలో భాగంగా నాగావళి రివర్ వ్యూ పార్క్ మరియు నాగావళి తీరంలో పలు ప్రాంతాలను 50 మంది ఎన్సిసి విద్యార్థులు పరిశుభ్రపరచినట్లుగా ఆయన తెలిపారు.

సోంపేట : జాతిపితగా ప్రపంచ దేశాల్లో సైతం పూజింపబడుతున్న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సోంపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద గాంధీజీవిగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఎంపిపీ డాక్టర్ నిమ్మన దాసు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జెడ్పీటీసీ తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావులు అదే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఉద్యోగులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కొత్తూరు : మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి, అదే సమయంలో భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని కూడా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహనీయ జాతి గర్వించదగ్గ నాయుకు లిద్దరికి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం పర్యవేక్షణా అధికారి బీవీఎస్ ప్రసాద్ రావు, ఉపాధి పథకం అధికారి ప్రేమలత సిబ్బంది పాల్గొన్నారు.

కవిటి : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని మండల స్థానిక ఎస్విజే విద్యాసంస్థల ఆవరణంలో ఎస్ వి జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 వాలంటీర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ 154వ జయంతి పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి ఎస్విజే విద్యాసంస్థల అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు నేటి విద్యార్థులకు ఎంతో ఆదర్శమని,బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింస సిద్ధాంతాలు ద్వారా స్వరాజ్యం సాధించారని అన్నారు. గాంధీ సిద్ధింతాలు చాలా దేశాలకు ఆదర్శమని,చాలా దేశాలు ప్రస్తుతం గాంధీ అహింస మార్గాలు పాటించి స్వరాజ్యం సాధించాయని అన్నారు. అందుకే గాంధీ పుట్టిన రోజున అంతర్జాతీయ అహింస దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జె ప్రిన్సిపాల్ ఎం భాస్కరరావు, ఎన్ఎస్ఎస్పిఓలు, సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభంజనంలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం : టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : తెలుగుదేశం శ్రేణులు కలిసికట్టుగా పనిచేసే ప్రభంజనంలో ఈసారి ఎన్నికల్లో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. బాబు అరెస్టుకు నిరసనగా సోమవారం నిర్వహించిన ఒకరోజు నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి, వాటిని నిరూపించలేక మరికొన్ని కొత్త కేసులు పెడుతున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో కక్షపూరితంగా వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా ఇరికించి జగన్ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కోట్లాదిమంది తెలుగు ప్రజలు ఈరోజు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలుపడం చూస్తుంటే వైసీపీకి వణుకు పుడుతుంది అన్నారు. ఆలస్యమైన చంద్రబాబు నిర్దోషిగా కడిగిన ముత్యముల బయటకు వస్తారని తెలిపారు. మీటనొక్కుల్లో కోతలు పెట్టిన జగన్ రెడ్డి ఆనాటి చంద్రబాబు చేసిన పనులకే రంగులు వేసి నాడు నేడు పేరిట బిల్లులు వసూలు చేస్తున్నారని ఇందులో ఎవరెవరు కమిషన్ ఎంతో పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. తిమ్మాపురం వద్ద ఉన్న గ్రానైట్ క్వారీలో మాత్రమే గ్రానైట్ కొనుగోలు చేయాలని నాడు నేడు పనులకు వాటిని ఉపయోగించాలని మౌఖిక ఆదేశాలు జారీచేసిన వారందరూ ఈ స్కామ్ లో భాగస్తులు అవుతారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పు చేసిన ఏ ఒక్కరిని విడిచి పెట్టేది లేదని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా ప్రజలు టిడిపికి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. వైసిపి ఎంత నిర్బంధించిన రోడ్డుపైకి వస్తున్న జనాలను చూసి జగ న్మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుంద న్నారు. ఇటువంటి ప్రభుత్వాలకు చరమగీతం పాడాల్సిన కాలం ఆసన్న మైందని పిలుపునిచ్చారు. కర్తలంతా మనోధైర్యం వీడ వద్దని పిలుపునిచ్చారు. నాలుగున్నర ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ బయటకు రావాలంటే పర్దాలు మూసుకుంటూ వస్తున్నారని, అన్ని వర్గాల వారిని అనగదొక్కారని హామీలు ఏమ య్యాయి అని నిలదీస్తారు అన్న భయంతోనే ముసుగు దొంగల ముఖ్యమంత్రి తిరుగు తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కార్యకర్తలంతా సంయమానంతో ఉన్నారని వారి సహనాన్ని అభినందించారు. దీక్ష అనంతరం ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ నిరాహార దీక్షలో పీరు కట్ల విశ్వ ప్రసాద్, మొదలవలస రమేష్, తమ్మినేని గీతాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, ఆనెపు రామకృష్ణ, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు సంపద రావు మురళీధర్ రావు, నూకరాజు, గోవిందరావు నాలుగు మండలాల మహిళలు, తెలుగుదేశం నాయకులతో పాటు మహిళ నాయకులు, అన్ని స్థాయి సంఘాల ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మండల మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పోలాకి : సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి పోలాకి మండలంలో సోమవారం పర్యటించారు. ఈనెల 4వ తేదీ బుధవారం శ్రీకాకుళంలో జరగబోవు రైతు సంఘం మండల మహాసభలు నిర్వహించనున్న నేపథ్యంలో ఆయన పోలాకి మండలం లో గల చలమయ్యవలస, ఈదులవలస గ్రామాల్లో పర్యటించి మండల మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈయనతోపాటు జి. రామకృష్ణ, నిమ్మాడ కృష్ణమూర్తి, కొన్ని సూర్యనారాయణ, కొన్ని లచ్చయ్య, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఎగిసిపడుతున్న నిరసన జ్వాలలు

విశాలాంధ్ర - కవిటి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుపై కవిటి మండలంలోని తెదేపా శ్రేణులు నిరసన జ్వాలలు సోమవారం రాత్రి కూడా కొనసాగాయి. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కవిటి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఆధ్వర్యంలో కొవ్వుత్తులతో నిరసన ప్రదర్శ నిర్వహించారు. ఈ సందర్భంగా కవిటి బస్టాండ్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు తెలుగుదేశం ఆధ్వర్యంలో కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. వివిధ గ్రామాలలో కొవ్వొత్తులు, సెల్ ఫోన్ లైట్లుతో నిరసన ప్రదర్శన చేపట్టారు.వైసీపీ ప్రభుత్వ అక్రమ అరెస్టును నిరసిస్తూ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బి రమేష్,తెదేపా మండల అధ్యక్షులు మణి చంద్రప్రకాష్,తెదేపా నాయకులు వాసుదేవరావు,బి సురేష్,బి విజయ్ కృష్ణ, బార్ల చినబాబు, తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పాలన నుంచి విముక్తి కలగాలి

ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రాష్ట్రంలో సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేసి వారి హక్కులను హరిస్తున్న చరిత్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అవేదన వ్యక్తం చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి సోమవారం వినతి పత్రం అందజేశారు. గాంధీ విగ్రహాల ఎదుట సర్పంచుల నిరసనలు సర్పంచుల సమస్యల పరిష్కరానికి చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం విడుదల చేసే 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే పంచాయతీ అకౌంట్లో జమ చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థతో పంచాయతీలను ఏమి చేయదలచుకున్నారో చెప్పాలన్నారు. పంచాయతీలో ఏ పనైనా సర్పంచ్ తీర్మానంతోనే జరిగేవన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలు గా మార్చేశారని విమర్శించారు. సర్పంచ్‌ల వ్యవస్థను నిర్వీర్యం చేస్తుండటం దారుణమన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ నిధులు రూ.8,660 కోట్లు సర్పంచ్‌లతో సంబంధం లేకుండా దారి మళ్లించుకున్నరన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ నిధులు రూ.8,660 కోట్లు సర్పంచ్‌లతో సంబంధం లేకుండా దారి మళ్లించుకున్నరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించకుండా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా మళ్లించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్థిక సంఘాల నిధులు దారి మళ్ళించకుండా అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు అనేపు రామకృష్ణం నాయుడు, మడపాం సర్పంచ్ వి. అప్పలనాయుడు , సానివాడ సర్పంచ్ రుప్ప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పారిశుధ్య విభాగంలో పని చేసే కార్మికులందరూ ఆరోగ్యంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ అన్నారు. సోమవారం రామక్రిష్ణా ఫ్రీ రీడింగ్ రూమ్ వద్ద పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. యు.హెచ్.సి ఆరోగ్య కార్యదర్శి జి. దేవకి, ఎస్. ధనలక్ష్మి సహాయంతో పారిశుధ్య కార్మికులకు బి.పి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులు పౌష్టికాహారం తీసుకుంటూ, వ్యవసానలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పొరిడా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : భారత మాజీ ప్రధాని, నియమ నిబంధనలకు, నిబద్ధతకు మారుపేరైన లాల్ బహద్దూర్ శాస్త్రి, జాతిపిత గాంధీ జీ జయంతి సందర్భంగా స్థానిక బాలికల సమీకృత సంక్షేమ వసతి గృహంలో ఘనంగా వార్డెన్ కవిటి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన టెక్కలి నియోజకవర్గం బీజేపీ నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం క్రీడా సామగ్రి పంచి పెట్టారు.

ప్రమాదాలు నివారణకు విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ

విశాలాంధ్ర - కాశీబుగ్గ : విద్యుత్ ప్రమాదాలు నివారణకు విద్యుత్ సిఎండి ఆదేశాల మేరకు పలాస సబ్ స్టేషన్ కు చెందిన విద్యుత్ ఉద్యోగులు పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశం ఉందని అందువలన వాటి నివారణ కోసం వివిధ రకాల సూచనలు సలహాలను ప్రజలకు అందిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఈ బి కృష్ణమూర్తి, కాశీబుగ్గ ఏఈ నాగభూషణం, లైన్ ఇన్స్పెక్టర్లు గార రాజారావు, గిరీశ్వరరావు, లైన్ మాన్లు హరిబాబు, గంగాధర్ పాల్గొన్నారు.

ఆదర్శ ప్రాయుడు లాల్ బహుదూర్ శాస్త్రి

విశాలాంధ్ర - కవిటి : నేటి తరానికి ఆదర్శప్రాయుడు లాల్ బహుదూర్ శాస్త్రి అని సర్పంచ్ పూడి వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని జగతి, బొరివంక, కవిటి తదితర గ్రామాలలో లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగతి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎంవ రమణమూర్తి చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ గాంధీజీ, నెహ్రూ లకు నమ్మకస్తుడైన అనుచరుడిగా శాస్త్రి ఉండేవారని అన్నారు.సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పూడి లోకనాథం మార్పు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలు సమాజంలో సమానమే

పాలతగాం పంచాయతీ సర్పంచ్ అప్పన్న

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : క్లాప్ మిత్రలు సమాజంలో తక్కువేమీ కాదని, మా అందరితో సమానమేనని పాలతగాం పంచాయతీ సర్పంచ్ నక్కిట్ల అప్పన్న అన్నారు. ఆదివారం పాలతగాం పంచాయతీ లో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం సర్పంచ్ నక్కిట్ల అప్పన్న అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాప్ మిత్రులు వలనే పంచాయతీ లో కల గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం క్లాప్ మిత్రులు తో కాఫీ త్రాగారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అరుణ అప్పలనాయుడు, వైకాపా యువ నాయకులు నక్కిట్ల నరేష్, విఆర్వో పిరియా రమణమూర్తి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర, వార్డు సబ్యులు, గ్రామ పంచాయతీ పెద్దలు, ఆషా వర్కర్లు, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రతపై దృష్టి సారించాలి : విద్యుత్తు ఉద్యోగులు

విశాలాంధ్ర - ఆమదాలవలస : విద్యుత్ పనులు నిర్వహించేటప్పుడు భద్రతపై దృష్టి సారించాలని భద్రతా పరిక రాలను ఉపయోగించుకోవాలని ఏడిఈజి భాస్కరరావు అన్నారు. భద్రత వారోత్సవాల్లో భాగంగా ఇండోర్ స్టేషన్ నుంచి ఎన్టీఆర్ కూడలి, ఓవర్ బ్రిడ్జ్, వైయస్సార్ కూడలి నుంచి గేటు వరకు భద్రత నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. వన్వే వద్దన్నా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భద్రత పాటించిన నాడు ప్రమాదాల నివారించ వచ్చునని తెలిపారు. ప్రజలకు విద్యుత్ అవసరాలు ఎంత సౌలభ్యంగా ఉంటాయో వాటిని వినియోగించుకునే తీరు ప్రమాద కరంగా ఉంటుందని భద్రతా నియమ నిమవళి పాటించి వినియోగించుకోవాలని తెలిపారు. పట్టణ ఏయి జీ రామారావు, రవికుమార్, రఘు, సింహాచలం, టి కృష్ణారావు, సిబ్బంది తదితరులు వినియోగదారుల భద్రతపై నినాదాలు చేశారు.

మంత్రి డా. సీదిరికి సన్మానం

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రగతి భవన్ లో సోమవారం పలాస ఎపి ఎన్జీవో సంఘం నాయకులు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ సందర్భంగా సన్మానం చేయడం జరుగుతుందని ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు బోనెల గోపాల్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలాస ఎంపీడీవో రమేష్ నాయుడు, మందస ఎంపీడీవో తిరుమల రావు, వజ్ర కొత్తూరు ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎన్జీవో వైస్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు, ఉదయ శంకర్ పాత్రో, మెడికల్ పూజారి శివ ప్రసాద్ సచివాలయ ఉద్యోగులు, మున్సిపాలిటీ ఉద్యోగులు, పాల్గొన్నారు.

చదువుతో పాటు సమాజసేవ అవసరం

విశాలాంధ్ర - పలాస : విద్యార్థులకు చదువుతో పాటు సమాజ సేవ చేయడం అలవర్చుకోవాలని రామకృష్ణ పురం సత్య సాయి విద్య విహార్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని రామకృష్ణ పురం సత్య సాయి విద్య విహార్ పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు శ్రమ దానం చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఎక్కడెక్కడ పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని శు భ్రపరచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, సెక్రటరీ శరత్, ఉపాధ్యాయులు సూర్యతేజ, దాలేటి మాస్టర్, ఉమ ఐస్వర్య, జయదేవ్, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు షర్టులు పంపిణీ

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ కె టీ రోడ్ లో గల లక్కీ షాపింగ్ మాల్ సౌజన్యం తో సోమవారం పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు 150 మంది ఆటో డ్రైవర్లకు షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఆదుకోవాలనే ఉద్దేశంతో తమ వంతుగా షర్టులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని లక్కీ షాపింగ్ మాల్ యాజమాన్యానికి కోరారు. కార్యక్రమంలో లక్కీ షాపింగ్ మేనేజ్మెంట్ స్టాఫ్ స్వామి, కమల్ రాజ్ వీరాస్వామి సురేష్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రాధాన్యం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : అహింస మార్గాన్ని అనుసరించాలని బోధించిన మహాత్మ గాంధీ అడుగుజాడల్లో దేశం నడుస్తుందని, ప్రపంచ దేశాలు అతని ఆదర్శంగా శాంతిని నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నాయని జూనియర్ సివిల్ జడ్జి వి.పరేష్‌కుమార్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి, వ్యర్థాలను ఏరి శు భ్ర పరిచారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు, కోర్టు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నారు. గాంధీ పార్క్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, కమీషనర్ ఎన్.రమేష్ తదితరులు పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఆనాడు గాంధీజీ అన్న మాటలు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తూ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని, ప్రజలకు సేవ చేసే విషయంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే విషయంలో సచివాలయాలు గొప్ప పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మెన్ దుక్క లోకేశ్వర రావు, వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ ప్రకాశరావు పట్నాయక్, 8, 9, 15, 18వార్డుల కౌన్సిలర్లు, మధు మూర్తి, బచ్చు జగన్, నీలాపు లక్ష్మీ, జగన్నాయకులు తదితరులు పాల్గొన్నారు. సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాదాలక్ష్మికాంతం మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, రత్తకన్న, పురుషోత్తపురం తదితర మున్సిపల్ పాఠశాలలు, మోడల్‌స్కూల్, శ్రీ వెంకటేశ్వర కాన్సెప్ట్ స్కూల్, జ్ఞానభారతి, స్వర్ణభారతి, శాంతినికేతన్, వినాయక విద్యానికేతన్, సత్యసాయి తదితర పాఠశాలలో గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.

పైడి మహేశ్వరరావుకి మంత్రి ధర్మాన అభినందన

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లాలను ఒక జోన్‌గా ఏర్పాటు చేసి, ఈ ప్రాంతానికి డాక్టర్ సెల్ ఇంఛార్జ్ గా పైడి మహేశ్వరరావును వైఎస్సార్ కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ నియామకం పై హర్షం వ్యక్తం చేస్తూ క్యాంపు కార్యాలయంలో మంత్రి ధర్మానను పైడి మహేశ్వరరావు కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఆయన్ను మంత్రి ధర్మాన అభినందించి, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. ఇదివరకూ ఈయన డాక్టర్ సెల్ కన్వీనర్ గా శ్రీకాకుళం జిల్లాకు పనిచేశారు. గత ఎన్నికల్లో పార్టీ విజయవంతానికి ఆయన కృషి చేశారని, పైడి మహేశ్వరరావు సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం జోన్ ఇంఛార్జ్ గా నియమించి, గౌరవించిందని మంత్రి ధర్మాన తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థనీయ ధోరణిలో నిర్వహించి పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి పిలుపు ఇచ్చారు.

అక్రమ అరెస్టుకు నిరసనగా శివుని ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - టెక్కలి : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం నరసింగపల్లి లో శివుని ఆలయంలో 111 టెంకాయలతో అభిషేకం కార్యక్రమం నిర్వహించారు, చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి రావాలని, నిర్దోషిగా బయటకు రావాలని, ఆ పరమశివుని ఆశీస్సులతో 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగపల్లి మాజీ సర్పంచ్ పోలాకి షణ్ముఖ శరణకుమారి, దారపు జోగారావు, దారపు పాపారావు, దారపు రాము, దారపు లక్ష్మీనారాయణ, సింగపురం షణ్ముఖరావు, రట్టి కామరాజు, రట్టి నారాయణరావు,పొలకి తిరుపతి,రట్టి చంద్రశేఖర్ రావు,పోట్నూర్ ఆనందరావు,పొట్నూరు జగన్నాయుకులు, మరియు నరసింగపల్లి పంచాయతీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8 నుంచి శ్రీకూర్మ క్షేత్రంలో వారోత్సవాలు.. మంత్రి ధర్మానకు ఆహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కూర్మనాథ దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబర్ 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే వారోత్సవాల కు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ను పాలక మండలి సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. వారోత్సవాలకు సంబంధించి ఏ విధంగా ఏర్పాట్లు చేస్తున్నారన్నది పాలక మండలి సభ్యులను మంత్రి ధర్మాన అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి మంత్రి ధర్మాన పలు సూచనలు చేశారు. వారోత్సవాలలో భాగంగా తప్పెటగుళ్ళు, కోలాటం, హరికథతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఆలయ ప్రత్యేక ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు. ఈవో గురునాథరావు, ప్రత్యేక అహ్వానితులు పొన్నాడ రిషి, పాలక మండలి సభ్యులు డబ్బిరు శ్రీనివాస్ రావు, పుడి కమల, బొర కృష్ణ వేణి, కొనాడ లక్ష్మి, ముంజేటి అప్పలకొండ, గౌరు శ్యామ్, నాగరాజా అచారి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ బాటలో ప్రతి ఒక్కరు పయనించాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్వాతంత్ర్య సముపార్జనకు కృషిచేసి, గ్రామస్వరాజ స్థాపనకు నాంది పలికిన పూజ్య బాపుజీ గాంధీ బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని, ఆయన అశయాలను సఫలీకృతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. సోమవారం గాంధీ 155వ జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి సర్పంచ్‌లు, ఎంపీటీసులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలోనే నడవాలని అలా నడిచిన నాడే మన పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందని విద్యార్థులకు వివరించి, మిఠాయిలు, పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందర్రాజు, వైఎస్ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, పార్టీ సీనియర్ నాయకులు పేడాద వెంకటరావు, స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, మండల బూత్ కమిటీ ఇంచార్జ్ వినోద్, స్థానిక ఎమ్పిటీసి శ్రీనివాస్ రెడ్డి, పంకు రాము, మెట్ట సింహాచలం, తర్ర రమణారావు, నేతింటి సింహాచలం, పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే హరిశ్చంద్రపురం టీడీపీ మహిళ అధ్యక్షరాలు, మాజీ సర్పంచ్ పూజారి శైలజాసత్యనారాయణ హరిశ్చంద్రపురం జిల్లా ఉన్నతపాఠశాల ఆవరణలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్.రాంకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి మండల టీడీపీఅధ్యక్షుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు కోరాడ పెద్ద గోవింద్, చిన్న గోవింద్, దేవాది సింహాద్రి, బోయిన సత్య శ్రీనివాస్, బోయిన రిత్విక్, తంగుడు సునీలుతో కలిసి పూలమాలలు వేసి నివాలులర్పించారు.

పుస్తక పఠనం ద్వారానే జ్ఞానం పెంపొందించవచ్చు

- ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పుస్తక పఠనం ద్వారానే జ్ఞానం పెంపొందించు బకోవచ్చునని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. సోమవారం మండల పరిషత్ అవరణలో ఉన్న విశాలాంధ్ర పుస్తక సంచార వాహనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కూడా విశాలాంధ్ర వారు గడిచిన, ప్రస్తుత సంఘటనలకు సంబందించిన కథలు, స్టోరీలను ముద్రించి ఈ వాహనాలు ద్వారా మన ముందుకు తీసుకువస్తున్నారని ఇది మనకు వరం లాంటిదని వారు అన్నారు. ఈ పుస్తక సంచారక వాహనంలో అన్ని రకాల పుస్తకాలు ఉన్నాయని, ముఖ్యంగా పురాతన కథలు, భక్తీకి సంబందించినవి, చిన్నారులకు, విద్యార్థులకు సంబందించిన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచారని ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైఎస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, ఎంపీటీసీ కె. శ్రీనివాస్‌రెడ్డి, పేడాడ వెంకటరావు, సింగువురం వినోద్, బెలమర మహేష్,పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పాలకుల బుద్ధి మారాలి : ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పాలన సాగించే వ్యక్తులు ప్రజల పట్ల, ప్రతిపక్షాల పట్ల సముచితంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో చేపట్టిన నిరహార నిరసన దీక్ష 20వ రోజుకు చేరుకుంది. సోమవారం దీక్షలో పొందూరు బాలకృష్ణ , మండల మోహన్ రావు, దుద్ది రమణ, మండల తులసి రావు, లొట్ల లోకనాథం, దుద్ది గంగులు, మండల చిరంజీవి, కోల్ల కూర్మారావు, కొన్ని చిన్నబాబు, నెయ్యల ఢిల్లేశ్వర రావు, మరిడి భాస్కర రావు, దుద్ది రాము, దుద్ది శంకర్‌తో పాలు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల కండువాలు ధరించి దీక్షలో కూర్చున్నారు. వారికి ఎమ్మెల్యే సంఘీభావం తెలిపి జాతీయ జెండాను పట్టుకుని దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రంలో గొంతెత్తి ప్రశ్నించే వారికి వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని, అక్రమ కేసులు, అరెస్టులతో, వేళాపాళ లేకుండా ఇళ్ళలోకి పోలీసులను చొప్పించి భయాత్పోతాలు సృష్టించడం ద్వారా అణగద్రొక్కాలన్నదే ఇప్పటి పాలకుల నైజమని అన్నారు. రాష్ట్రంలో వై.సి.పి భవిష్యత్‌ను ప్రజలు నిర్ణయించేసారని, తెలుగుదేశం పార్టీదే భవిష్యత్ అనే బలమైన సంకేతాలను తట్టుకోలేని స్థితిలో పథకాల పేరుతో ఓ ప్రక్క అధికార ఒతిళ్ళతో ఓ ప్రక్క ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, పత్రి తవిటయ్య, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, సుభాష్ రౌళొ, బి.లోహిదాసు, కె.గోపి, పరశురాం, రెయ్యి జానకిరావు, సాడి సహదేవ్, దక్కత దిల్లీరావు, దక్కత కామేష్, మణిచంద్ర ప్రకాష్, పొందల క్రిష్ణారావు తదితరులు మద్దత్తుగా పాల్గొన్నారు. అనంతరం పాలక పక్షానికి, ముఖ్యమంత్రి సద్బుద్ధితో వ్యవహరించేలా చూడాలని, అరాచకత్వాని రూపుమాపాలని కోరుతు గాంధీ పార్కులో మహాత్మగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు ఇతర పార్టీ క్యేడర్ వినతి పత్రాన్ని సమర్పించింది.